క్లుప్తంగా

న్యాయం జరిగే వరకు పోరాటం



రాజంపేట: మండల కేంద్రంలోని సర్వే నంబరు 575లో నాలుగు ఎకరాలకు పైగా ఉన్న భూమి బస్వన్నపల్లికి చెందిన బుర్రి సాయికి చెందే వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి దశరథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వారసత్వంగా ఉన్న భూమికి తహసీల్దార్ కొత్త పాస్‌బుక్ మంజూరు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.బాలరాజ్, మండల కార్యదర్శి బత్తుల ఈశ్వర్, హన్మండ్లు, శ్యామల, లక్ష్మి, స్వప్న, రాజయ్య పాల్గొన్నారు.

వేతన సవరణ కోసం ఆందోళన



నిజాంసాగర్: ప్రభుత్వ ఒప్పందం మేరకు ట్రాన్స్‌కో ఉద్యోగులకు వేతన సవరణతో పాటు ఇతర సదుపాయాలు శుక్రవారం నిజాంసాగర్ ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు అక్షయ్, జాబర్, సాయి, సంతోష్, ఖదీర్, రాము, సాయిలు, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

మద్నూర్: డిమాండ్లు పరిష్కరించాలని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్, విద్యుత్ సబ్ స్టేషన్‌లలో ఖాళీల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యాక్రమంలో ట్రాన్స్‌కో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, లైన్‌మెన్ ప్రకాశ్, జేఎల్‌ఎంలు అనిల్, స్వామి, నరసింలు, ప్రశాంత్, అనిల్, రమేశ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం




పెద్దకొడప్‌గల్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ తిర్మల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండేరావు, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

గాంధారి: మండల కేంద్రంలో సర్పంచ్ సంజీవు సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శంకర్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ సాయికుమార్, ఉప సర్పంచ్ రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం క్యాంపు తండాలో ఎంపీపీ నీరజావెంకట్రాం రెడ్డి సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. సర్పంచ్ నాన్కుపీర్యానాయక్, ఉప సర్పంచ్ కొండ సాయిలు పాల్గొన్నారు.

శనగకు మద్దతు ధర



రాజంపేట: ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో శనగలు విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని రాజంపేట సొసైటీ చైర్మన్ నల్లవెల్లి అశోక్ అన్నారు. శుక్రవారం ఆయన శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. క్వింటాల్‌కు రూ.5,335 మద్దతు ధర కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల స్వరూప, జెడ్పీటీసీ కొండహన్మండ్లు, సొసైటీ వైస్ చైర్మన్ ఆమిదాల రమేష్, ఏవో జోత్స్న, సీఈవో వెంకటేశ్వర శర్మ, ఏఈవో శ్రీకాంత్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు బల్వంతరావ్, చింతల స్వామి పాల్గొన్నారు.

పోలీసుల జులుం ఆపాలి

భిక్కనూరు: రాష్ట్రంలో రోజురోజుకు పోలీసుల జులుం పెరిగిపోతోందని బీఎస్పీ ఆధ్వర్యంలో భిక్కనూరు శుక్రవారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం పోలీసుల చేత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పాలన కొనసాగిస్తోందని బీఎస్పీ కామారెడ్డి నియోజకవర్గం ఇంచార్జి పెద్దబచ్చగారి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. మెదక్‌లో ఖాదిర్‌ఖాన్ మృతికి కారకులైన పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గంగల్ల రవీందర్, కర్రోల్ల రాజు, పర్వీజ్‌పాష, మహిపాల్ పాల్గొన్నారు.

నిర్మించారు.. వదిలేశారు!

- ప్రారంభానికి నోచుకోని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ క్వార్టర్
- పనులు పూర్తయినా ఏడాదిగా వృథాగా ఉంటున్న భవనం



ప్రారంభించని ఫారెస్ట్ బీట్ అధికారి క్వార్టర్



భవనంపై ఉన్న బీరు సీసాలు

నాగిరెడ్డిపేట: మండల కేంద్రమైన నాగిరెడ్డిపేటలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ క్వార్టర్ పనులు ఏడాది కిందట పూర్తయ్యాయి. అయితే ఇప్పటికీ భవనం ప్రారంభించాలనే ఆలోచన రాకపోవడం శోచనీయం. రూ.19 లక్షలతో 2021లో మండలకేంద్రం గోపాల్‌పేటలో ప్రధాన రహదారి పక్కన క్వార్టర్‌ను నిర్మించారు. గతంలో అక్కడ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు సంబంధించి గెస్ట్‌హౌస్ ఉండేది. ఆ గెస్ట్‌హౌస్ శిథిలావస్థకు చేరి కూలిపోవడంతో వాటి స్థానంలో బీట్ ఆఫీసర్ క్వార్టర్ పేరిట భవనాన్ని నిర్మించారు. క్వార్టర్‌ను ప్రారంభించక పోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రివేళ కొంతమంది భవనంపైకి వెళ్లి మద్యం సేవిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. క్వార్టర్‌లో బీట్ ఆఫీసర్ ఉండే పరిస్థితి లేకపోవడంతో అందులోకి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని తరలించాలని అధికారులు భావిస్తున్నా అధికారికంగా వాటిని ప్రారంభించకపోవడంతో అందులోకి వెళ్లేందుకు వెనుకడుగు వేస్తున్నారు. నాగిరెడ్డిపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ప్రస్తుతం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఇరుకుగదుల్లో తాత్కాలికంగా కొనసాగిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నూతనంగా నిర్మించిన బీట్ ఆఫీసర్ క్వార్టర్‌ను ప్రారంభించాలని కోరుతున్నారు.

నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలి



సదాశివనగర్‌లో మాట్లాడుతున్న అధికారులు



గండివేట్‌లో వరి పొలాన్ని పరిశీలిస్తున్న ఏవో

సదాశివనగర్: నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నీరు, భూమి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ మండలాలకు చెందిన 70 మంది ఏఈవోలకు అవగాహన కల్పించారు. అలాగే నేలల్లో భూసారాన్ని పెంపొందించేందుకు పాటించాల్సిన పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రజాపతి, ఏడీఏలు రత్న, సునీత, సైంటిస్టులు మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా అధికంగా వాడొద్దు

గాంధారి: పంట పొలాల్లో యూరియా అధికంగా వాడొద్దని ఏవో నరేష్ రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన గండివేట్‌లో సాగు చేసిన వరి పంటను పరిశీలించారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు యూరియా వాడాలని ఆయన పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యకు పెద్ద పీట



అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే హన్మంత్‌సింధే

నిజాంసాగర్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే అన్నారు. శుక్రవారం మండలంలోని అచ్చంపేట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆయన అనంతరం ఎస్సీ సంక్షేమ గురుకులంలో ఇంటర్ గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, సర్పంచ్ అనుసూయ, బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, గైని విఠల్, మనోహర్, నర్సింహారెడ్డి, వాజిద్ అలీ, అంజయ్య, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను నివారించండి



ఎల్లారెడ్డిరూరల్: విద్యుత్ కోతలను నివారించాలని కోరుతూ తెలంగాణ జన సమితి నాయకులు (టీజేఎస్) నిజ్జన రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ సబ్ ఇంజినీర్ దీపికకు వినతిపత్రం అందించారు. విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోతున్నాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు లక్ష్మణ్, రజనీకాంత్, కుమార్ తదితరులు ఉన్నారు.

చెత్తతో ఎరువు తయారీ



నస్రుల్లాబాద్: తడి, పొడి చెత్తను వేరుగా వేయాలని ఎంపీవో రాము సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో మహిళలకు అవగాహన కల్పించారు. తడి చెత్తను ఎరువుగా తయారు చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట ఏపీఎం గంగాధర్, మహిళా సంఘం అధ్యక్షురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సదాశివనగర్: గౌడ కులస్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని మంత్రి స్వగృహంలో కామారెడ్డి జిల్లా జైగౌడ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను జైగౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జైగౌడ్ సంఘం జాతీయ అధ్యక్షుడు రామారావు గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు సాయిరాం గౌడ్, మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి



ఎల్లారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న కారోబార్లు

ఎల్లారెడ్డిరూరల్: పెండింగ్‌లో ఉన్న నాలుగు వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కారోబార్లు ఎల్లారెడ్డిలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి అందజేశారు. కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, దుర్గాగౌడ్, బాలయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



లింగంపేట: రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం వార్షిక డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం అధ్యక్షుడు సల్ల కిష్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మోతిలాల్, లైన్‌మెన్ గౌస్, జూనియర్ అసిస్టెంట్ హవైజ్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలి



మాట్లాడుతున్న బీఎల్‌ఎఫ్ నాయకుడు వెంకట్

కామారెడ్డి టౌన్: రాష్ట్రంలోని నిరు పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ పార్టీ (బీఎల్‌ఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు బీఎల్‌పి, బీఎల్‌ఎఫ్, బీఎల్‌టీయూ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకొచ్చే వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దిరాములు, నాయకులు వడ్ల సాయికృష్ణ, నగేష్, గంగమణి, గోదావరి, లక్ష్మి, సమీనా, కిష్టమ్మ పాల్గొన్నారు.

డీలర్ల కమీషన్ పెంచాలి



తిర్మల్‌రెడ్డిని కలిసిన రేషన్ డీలర్ల సంఘం నేతలు

కామారెడ్డి రూరల్: రేషన్ సరుకులు పంపిణీ చేసినందుకు చెల్లించే కమిషన్‌ను పెంచాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమలరెడ్డికి రేషన్ డీలర్ల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన్ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి లకిడి శంకర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల నరసింహులు, కార్యవర్గ సభ్యులు దామరంచ రాజు, శాబ్దిపూర్ భూమయ్య పాల్గొన్నారు.

ఇళ్ల కోసం దరఖాస్తులు



ఎల్లారెడ్డి: పేదలు డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మున్సిపల్ చైర్మెన్ సత్యనారాయణ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు మున్సిపల్ పరిధిలోని సోమార్‌పేట్ బైపాస్ వద్ద 300 ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్, కౌన్సిలర్లు సాయిలు, రాము తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చట్టాలను అమలు చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

సదాశివనగర్/కామారెడ్డి రూరల్/బాన్సువాడ టౌన్/గాంధారి: ర్యాగింగ్ వేధింపులతో వరంగల్‌లో చదువుతున్న పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గోర్‌సేన జిల్లా అధ్యక్షుడు దేవీసింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ధన్వాల్‌కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా నిందితుడిని కఠినంగా శిక్షించాలని జిల్లా గోర్ శిక్వాడీ అధ్యక్షుడు మాలోత్ శివరాం జాదవ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ర్యాగింగ్ చట్టాలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ బాన్సువాడలో డిమాండ్ చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని జమున వెంకట్ రాథోడ్ ఆధ్వర్యంలో గాంధారి తహసీల్దార్ గోవర్ధన్‌కు వినతి పత్రం ఇచ్చారు.

నట్టల మందు పంపిణీ



నాగిరెడ్డిపేట: మండలంలోని జలాల్‌పూర్, ఆత్మకూర్ గ్రామాల్లో గొర్రెలు, మేకలకు శుక్రవారం నట్టల నివారణ మందును తాగించినట్లు మండల పశు వైద్యాధికారి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూర్ సర్పంచ్ బాల్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది సతీష్, విజయ, గౌస్, కిషన్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని గండిమాసానిపేట, జంగమాయిపల్లి, బ్రాహ్మణపల్లి, ఆజామాబాద్, అన్నాసాగర్ గ్రామాల్లో జీవాలకు నట్టల నివారణ మందు వేసినట్లు పశు సంవర్ధక శాఖ ఏడీ సుభాష్ తెలిపారు.

బీబీపేట: మండల కేంద్రమైన బీబీపేటలో పశువైద్య అధికారి హేమశ్రీ అధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి భరత్, ఏడీ సంజయ్, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తల్లీకూతురు అదృశ్యం

ఎల్లారెడ్డి: మండలంలోని భిక్కనూర్‌కు చెందిన తల్లి, కూతురు 23 నుంచి కనబడడం లేదని ఏఎస్సై నర్సింగ్‌రావు తెలిపారు. పద్మకు ఐదేళ్ల క్రితం నాగిరెడ్డిపేట మండలం తాండూర్‌కు చెందిన కుమార్‌తో వివాహమైంది. భార్యాభర్తలు తరుచు గొడవ పడుతుండేవారు. దీంతో పద్మ ఆరు నెలల కిందట తల్లి వద్దకు వెళ్లింది. 21న సత్తెవ్వ తన కూతురిని అత్తగారింటికి పంపగా మళ్లీ గొడవ పడడంతో భర్త కుమార్ మరుసటి రోజే భార్య పిల్లలను భిక్కనూరు పంపించాడు. పద్మ తన చిన్న కూతురు అర్చనతో కలిసి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు.

పాతరాజంపేటకు చెందిన ఒకరు..

కామారెడ్డి క్రైం: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పాతరాజంపేట ఇందిరానగర్ కాలనీలో ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు దేవునిపల్లి ఎస్సై ప్రసాద్ శుక్రవారం తెలిపారు. కాలనీకి చెందిన ఆదినారాయణ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. అతని వద్దకు ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం నుంచి సూర్యారావు అనే వ్యక్తి రెండు రోజుల క్రితం పని కోసం వచ్చాడు. శుక్రవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వెళ్లిన సూర్యారావు తిరిగి రాలేదు. ఆచూకీ లభించకపోవడంతో దేవునిపల్లి పోలీసులకు ఆదినారాయణ ఫిర్యాదు చేశాడు.

ఆధ్యాత్మికం..

■ **కోటదుర్గా దేవి ఆలయంలో స్పీకర్ పూజలు**



బాన్సువాడ టౌన్: పట్టణంలోని కోటదుర్గాదేవి ఆలయంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గురువినయ్, పత్తి శ్రీకాంత్, ఉప్పరి లింగం పాల్గొన్నారు.

■ **భక్తిని పెంపొందించుకోవాలి**

సదాశివనగర్: ప్రతి ఒక్కరు భగవంతుని పట్ల భక్తి భావం కల్గి ఉండాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్సింలు, సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ **ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ**

నిజాంసాగర్: మండలంలోని సింగితం గ్రామంలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, మాజీ చైర్మన్ దఫేదార్ రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో సింగితం సర్పంచ్ లావణ్య, సాయాగౌడ్ పాల్గొన్నారు.

■ **బీరప్ప ఆలయంలో..**

బీబీపేట: మండల కేంద్రంలోని కుర్మ సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బీరప్ప, దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుర్మ సంఘం అధ్యక్షుడు పెద్దొల్ల మల్లయ్య, మదిరె బీరయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు పర్శరాంలు, ప్రధాన కార్యదర్శి దేవరాజు, కనకరాజు, రాజు, మహంకాళి పాల్గొన్నారు.

■ **గాయత్రి ఆశ్రమంలో..**

బీబీపేట: మండలంలోని జనగామ గ్రామంలో శ్రీ శ్రీనివాస గాయత్రి యోగాశ్రమంలో గాయత్రి మాత, రాధాక్రిష్ణ, నవగ్రహాలను ప్రతిష్ఠించారు.

■ **హనుమాన్ మాల స్వీకరణ**



నిజాంసాగర్: పిట్లం, నిజాంసాగర్ తదితర మండలాలకు చెందిన పలువురు శుక్రవారం మల్లూర్ హనుమాన్ మాల ధరించారు. ఆల యాల వద్ద సన్నిదానాలు ఏర్పాటు చేసుకొని రెండు పూటలా పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

■ **ఎల్లమ్మ ఆలయంలో పూజలు**

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం పురోహితులు శ్రీ పతిరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సమాచారం..

■ **నేడు మండల సర్వసభ్య సమావేశం**

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్‌నాయక్ తెలిపారు. సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

■ **మాధవానంద సరస్వతి స్వామి రాక**

నిజాంసాగర్: మండలంలోని నర్వ గ్రామ అనుమాన్ ఆలయానికి శనివారం రంగంపేట పీఠాధీశులు శ్రీశ్రీ మాదవానంద సరస్వతి స్వామిజీ రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

■ **పెద్దమ్మ తల్లి నాటక ప్రదర్శన**

సదాశివనగర్: మండలంలోని వజ్జపల్లిలో శనివారం నుంచి పెద్దమ్మతల్లి నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు సర్పంచ్ ఎర్రం నర్సయ్య తెలిపారు.

■ **26 నుంచి క్రెడా నామినేషన్ల స్వీకరణ**

కామారెడి అర్బన్: కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ (క్రెడా) ఎన్నికల కోసం 26 నుంచి వచ్చే ఒకటో తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారి జి. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్తం

మొరం రవాణా అడ్డగింత

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారం నుంచి అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న వాహనాలను స్థానికులు శుక్రవారం రాత్రి అడ్డుకున్నారు. నిత్యం వందల వాహనాల ద్వారా మొరం తరలిస్తున్నట్లు ఆర్డీవో, తహసీల్దార్‌కు పలు మార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని పేర్కొన్నారు.

ఎక్సైజ్ శాఖ మంత్రికి ఘన స్వాగతం

భిక్కనూరు: నిజామాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కామారెడ్డి జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారులు శుక్రవారం భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి రవీందర్‌రాజు, దోమకొండ, కామారెడ్డి ఎక్సైజ్ సీఐలు పోతిరెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాలు ప్రారంభం

లింగంపేట: మండలంలోని బోనాల్ గ్రామంలో శుక్రవారం నుంచి బీరప్ప ఉత్సవాలు ప్రారంభించినట్లు మాజీ సర్పంచ్ కుర్మ సాయిలు తెలిపారు. 24న మంద పోచమ్మ పండుగ, 25న మైలలు తీయుట, రాత్రి గద్దె బోనాలు, 26న గంగపూజ, 27న కల్యాణం, గావు పట్టుట తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని లింగారెడ్డిపేట ఎస్సీ కాలనీ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ వాసులు శుక్రవారం మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు.

బస్సుడ్రైవర్‌కు డీఎం మందలింపు

నిజాంసాగర్: సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ బస్సు నడుపుతున్న డ్రైవర్ హసంను శుక్రవారం బాన్సువాడ ఆర్టీసీ డీఎం సదాశివ్ మందలించాడు. బాన్సువాడ డిపోకు చెందిన అద్దె బస్సు 60 మంది ప్రయాణికులతో ఎల్లారెడ్డి వైపు వెళ్తోంది. సింగితం గేటు సమీపంలో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో అటుగా వెళ్తున్న డీఎం గుర్తించి డ్రైవర్‌ను మందలించాడు.

బీజేపీ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

ఎల్లారెడ్డి: బీజేపీ పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకులు దేవేందర్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిలో స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. నాయకులు బాలకిషన్, ప్రశాంత్‌గౌడ్, రాజేష్ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని శుక్రవారం దేవాదాయశాఖ డిప్యూటీ ఇంజనీర్ ఓంప్రకాశ్ పరిశీలించారు. ఆయన వెంట జెడ్పీటీసీ మిన్కూరి రాంరెడ్డి, ఈవో ప్రభురాంచంద్రం పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ బర్త్ డే వేడుకలు

నిజాంసాగర్: మండలంలోని మహమ్మద్‌నగర్ గున్కుల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, మాజీ జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, నాయకులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, గైని. విఠల్, మనోహర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.